
# పల్లెలో కాలు – కల్లెలో పాలు

పోట్లూరు సుబ్రహ్మణ్యం

"ఏమండోయ్ త్వరగా వచ్చేసెయ్యండి" కేక పెట్టింది నా శ్రీమతి.

"అలాగే"... అంటూ పలుచటి ప్లాస్టిక్ సంచి చిన్నదిగా మడచి జేబులో పెట్టుకొని బస్‌స్టాప్ వైపు నడిచాను.

నేను మామూలుగా రెండు మైళ్ళు దూరంలో ఉన్న పెద్ద మార్కెట్‌కి ఎప్పుడూ సైకిల్ మీదనే పోతుంటాను. కాని ఉదయం సైకిలు పంచరయినందున ఈ రోజు సిటీ బస్సులో వెళ్లా ల్సొంచింది.



దూరం నించి సిటీ బస్సు వస్తోంది. జేబు తడుముకున్నాను. జేబులో ఇరవై రూపాయల నోటుంది. ప్రస్తుతం దేశంలో చిల్లర కొరత విపరీతంగా ఉంది. బస్సులో ఎక్కితే చిల్లర కావాలంటారు. మార్కెట్‌కి వెళితే చిల్లర లేదంటాడు. ఇక హొటల్లో సరేసరి. బిల్లు కౌంటర్లో ఇచ్చి అరగంట నిలబడితేగాని చిల్లర ఇవ్వడు. అదీ వది పైసల్లో, ఇరవై పైసలలో తగ్గించి.

బస్సు ఝామ్మంటూ వచ్చి అలవాటు ప్రకారం స్టాపు దాటి యాభై గజాల అవతల ఆగింది. వీటితో బాగా ఎక్స్‌పీరియన్స్ ఉన్న ప్రయాణీకులు స్టాపుకు అవతలే నిలబడియున్నారు. నాలాంటి వాళ్లు బస్సు స్టాపులోనే నిలబడి ఉన్నారు. ఎలాగయితేనేం అందరూ బస్సు మీద దాడి చేసారు. యుద్ధభూమిలో విజయం సాధించినంత ఆనందంగా దూరారు.

"టికెట్...టికెట్" వస్తున్నాడు కండక్టర్.

"మార్కెట్..." అంటూ ఇరవై రూపాయల నోటందించాను.

"ఏమిటి సార్ ఇది. యాభై పైసలు టిక్కెట్టుకు ఇరవై రూపాయల కాగితమా. ఇలా అయితే ఇక అయినట్లే" అంటూ ఇరవై రూపాయల నోటు తిరిగి చేతిలో పెట్టబోయాడు.

నేను దాన్ని తీసుకోలేదు. పై పెచ్చు చిల్లర మీదున్న ఏవ్యాభావాన్ని నాలుగు మాటల్లో అడిగేసాను.

"ఏమయ్యా అందర్నీ చిల్లరివ్వండి, చిల్లరివ్వండి అని అడుగుతున్నావు. ఏం చేసుకొంటావు చిల్లర్ని. ఏమయినా చిల్లర కమిషన్ వ్యాపారం పెట్టావా. అందరూ చిల్లర ఎక్కడతెస్తారయ్యా? చిల్లర ఇచ్చిన వాళ్ల దగ్గర తీసుకోవాలి. నోట్లు ఇచ్చిన వాళ్లకు చిల్లర ఇవ్వాలి. అదీ పద్ధతి" అన్నాను.

బస్సులో వాళ్లంతా నావైపు మెచ్చుకోలుగా చూసారు. కండక్టరు ఇక వాదించి లాభం లేదనుకున్నాడు కాబోలు.

"సార్ మీకు చిల్లర దిగేటప్పుడు ఇస్తాను" అన్నాడు ప్రాధేయపూర్వకంగా.

నేను కూడా కూల్ అయిపోయి "దానికి నేను కాదనడం లేదుగా" అన్నాను.

బస్సు మొదటి స్టేజీ దాటి రెండవ స్టేజీ మార్కెట్ దగ్గర ఆగింది. దిగుతూ "ఛేంజ్" అన్నాను.

"ఇదుగోండి సార్ పంతొమ్మిదీ యాభై పైసలు" అంటూ ఒక పదినోటూ, ఒక అయిదు నోటూ, రెండు రెండు రూపాయల నోట్లు, యాభై పైసల చిల్లర నా చేతిలో పెట్టాడు.

నేను ఆ డబ్బు అందుకొని జేబులో పెట్టుకొని గర్వంగా నవ్వుకొంటూ మార్కెట్ గేటు దగ్గర కొచ్చాను.

ఇంతలో మార్కెట్‌లోంచి కూరగాయల సంచీ పట్టుకొని వస్తున్న నా మిత్రద్వయం నన్ను చుట్టుముట్టారు.

"ఏరా నిన్న ఇంక్రిమెంటు ఆరియర్స్ డ్రా చేసి సెక్షన్‌లో టీ కూడా ఇప్పించకుండా వచ్చేస్తావా" అన్నాడు ఆనంద్.

"పోనీరా. వాళ్లని వదిలేస్తే వదిలాడు. ఇంపార్టెంట్ ఫ్రెండ్స్‌మయిన మమల్ని కూడా మోసగించడం బాగలేదు. ఇప్పటికయినా మించి పోయింది లేదు. పద పోదాం" అన్నాడు దగ్గరలో ఉన్న కాంటీన్ వైపు దారి తీస్తూ భాస్కర్.

"ఒరేయ్ ఇప్పుడు డబ్బులెక్కడివిరా. అయినా వర్ష



"నీరూ, బీరూ ఓ గాడిద ముందు పెడితే అది దేన్ని తాగుతుంది" అన్నాడుప్రభాకర్.

"నీరును" అన్నాడు సారంగపాణి.

"చూశావా! గాడిద కూడా బీరును ముట్టదు. కానీ నువ్వు మాత్రం..."

"ఆగాగు... అది గాడిద కాబట్టి ముట్టదు" అన్నాడు సారంగపాణి.

అంతే ప్రభాకర్‌కి మరి ఏం మాట్లాడాలో అర్థం కాలేదు.

-చాగావురం

మొచ్చినా, ఎండకాసినా, జలుబు చేసినా, షేవింగు చేసుకొన్నా మీకు పార్టీలు. ఎక్కడ ఇచ్చేది" అన్నాను వినుగ్గా.

"నోర్మూసుకోరా. నీవో దానకర్ణుడవు. దయార్ద్రహృదయుడవు. అందమైన అమ్మాయిల అంతరంగ హృదయుడవు. స్టెనో సుకుమారి నుంచి ఆఫీసర్ అనూరాధ వరకు నీచేత వలపింపబడ్డవాళ్లే. ఇంత అదృష్ట జాతకుడివి ఇంత చీప్ బుద్దేందిరా" అన్నాడు భాస్కర్.

వాడు నా ఆయువు పట్టుమీద కొట్టాడు. నా బలహీనతను హిప్నటైజ్ చేసాడు. నేను నాకు తెలియకుండానే గర్వంతో ఉబ్బిపోయాను.

"ఒరేయ్ ఆంజనేయుడి తోకలా పెరిగిపోయే ఈ విజయవాడ పట్టణంలో శ్రీ కృష్ణుడి విశ్వరూపానివిరా నువ్వు" అంటూ పొగడిపారేశాడు ఆనంద్.

అంతే... ముగ్గురమూ దగ్గర్లో ఉన్న టీ కాంటీన్‌లో దూరాము.

కూర్చుంటూనే "మూడు ఆమ్లెట్" అంటూ అరిచాడు ఆనంద్.

"సింగిల్" అన్నాను నేను.

"సింగిల్ లేరా. బోడి డబుల్ ఇక్కడ బాగుండదు" అన్నాడు.

## రక్తం చిమ్మే బల్లి

బల్లి అనగానే గోడ మీద అటూ ఇటూ తిరిగే 'హోమ్ లిజర్డ్' గుర్తుకు వస్తుంటుంది. కాని 'లిజర్డ్స్'లో చాలా రకాలే ఉన్నాయి. ఉత్తర అమెరికాలో ముళ్ల కప్పలా ఉండే లిజర్డ్ ఉంది. ఈ *'Horn toad Lizard'* భయపడినప్పుడు తన కళ్ల నుండి రక్తం చిమ్ముతుంటుంది. అలా అది చిమ్మే రక్తం ఒక మీటరు దూరం వరకు వెళ్లి పడుతుంటుంది! ఇలా రక్తం చిమ్మడంతో శత్రువు భయపడి పారిపోతుంది. ఆత్మరక్షణ ప్రక్రియలో ఇదో 'ట్రిక్' మాత్రమేనని ఆ శత్రువుకు తెలియదు కదా మరి.

భాస్కర్ వెంటనే లేచాడు "ఇప్పుడే వస్తా" అంటూ లోపలికి వెళ్లాడు. లోపలికి వెళ్లి పది నిమిషాల్లో ముఖం కడుక్కొని వచ్చాడు.

"ఆమ్లెట్లు చెబుతారనుకోలేదురా. అందుకే ముఖం కడుక్కుని వచ్చాను." అన్నాడు అతను నిద్రలేచి నేరుగా మార్కెట్‌కు వచ్చినందుకు బాధపడుతూ.

నేను వాడివైపు "ఏడ్చావులే" అన్నట్లు చూశాను.

వాడు నా వైపు ఏడవడంగాదు. టిఫిన్ ఫ్రీగా ఇచ్చేవాళ్లుంటే ఏడు మైళ్లైనా నడిచి వస్తా అన్నట్లు చూశాడు.

ఇంతలో మూడు ఆమ్లెట్లు వచ్చాయి. నన్ను మభ్యపెట్టి ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ నాకు బాధ కలగకుండా చూస్తున్నారు.

ఆమ్లెట్లు తినడం పూర్తికాగానే "మూడు కప్పుల పాలు" అని అరిచాడు.

"టీ త్రాగరా" అన్నాను.

"టీ ఎప్పుడో త్రాగడం అయిపోయింది. ఆమ్లెట్ లాంటి విటమినైజ్‌డ్ ఫుడ్ తిన్నప్పుడు పాలులాంటి పౌష్టికాహారం తీసుకోవాలోయ్ అంటూ నన్ను సున్నితంగా మందలించాడు.

ఇంతలో మూడు కప్పుల్లో పాలు వచ్చాయి. నన్ను మరోసారి పొగుడుతూ వాళ్లిద్దరూ పాలు సేవించారు. వాళ్లతోపాటు నేను.

సర్వర్ బిల్లు తెచ్చి నేరుగా నా ముందు టేబుల్ మీద అద్దాడు. ఏ శతాబ్దంలో తుడిచారో తెలియదుగాని ఆ టేబుల్ మీదున్న జిడ్డుకు బిల్లు ఫెవికోల్ కంటె గట్టిగా అతుక్కుపోయింది. మూడు ఆమ్లెట్లు మూడు రెళ్లు ఆరు. మూడు కప్పుల పాలు మూడు రూపాయలు మొత్తం తొమ్మిది రూపాయలు బిల్లు.

నా గుండె దడదడ లాడిపోయింది. మొత్తం నా దగ్గరున్న పందొమ్మిది యాభై పైసల్లో తొమ్మిది పోతే మిగిలేది పది యాభై పైసలు మాత్రమే. రెండు రోజులకు సరిపడా శ్రీమతి వ్రాసిన ఆరు ఆయిటమ్స్‌లో చివరి మూడు అయిటమ్స్ మాత్రమే తీసుకొని పోగలను.

ఇంకా ఆలస్యం చేస్తే సిగరెట్, వక్క పొడి లాంటి వాటిని కూడా ఇప్పించాల్సి వస్తుందనే నమ్మకముండడంతో వెంటనే బిల్లు తీసుకొని కౌంటర్ దగ్గరికి నడిచాను. కౌంటర్ దగ్గర బిల్లు పడేసి పది రూపాయల నోటు టేబుల్ మీద పడేశాను.

కౌంటర్ దగ్గర వ్యక్తి ఆ నోటును అటూ, ఇటూ ఒకసారి తిప్పి చూసి "ఇది చెల్లదు" అంటూ నా ముందుకు నెట్టాడు.

"ఏం" అన్నాను.

"చూడండి, మీకే తెలుస్తుంది" అన్నాడు.

పది రూపాయల నోటు మధ్యకు రెండుగా చీలిపోయి ఉంది. ఎవరో నకల కళావల్లభుడు ఆ చిరుగు ఏమాత్రం కనిపించకుండా ప్లాస్టిక్ కాగితంతో అంటించి ఉన్నాడు. మిగతా చిల్లర చూసుకున్నాడు. అయిదు రూపాయల నోటుకు మధ్యలో బంగాళాఖాతం మధ్య ఏర్పడిన సుడిగుండంలా పది పైసల బిళ్లంత వెడల్పున పెద్ద కన్నడం ఏర్పడి ఉంది. మిగతా రెండు, రెండు రూపాయల నోట్లూ మడతలు విప్పితే ఏ మడతకామతత స్వేచ్ఛాజీవులయ్యేట్లు ఉన్నాయి.

నా గుండె ధన్‌మంది. నేను బస్సు కండక్టర్ దగ్గర ఇరవై రూపాయలకు చిల్లర అవలీలగా సంపాదించానని ఆనందించానే గాని, ఇంత దారుణంగా మోసపోత

ననుకోలేదు. ఇప్పుడెలా ఈ బిల్లు చెల్లించడం? కౌంట ర్లోని వ్యక్తి వేరే బిల్లులు అందుకుని డబ్బు తీసుకుంటు న్నాడు.

నా ఫ్రెండ్స్ దగ్గర కచ్చితంగా డబ్బులుండవు. కారణం మార్కెట్ పని చేసుకుని తిరిగి వస్తున్నారు కనుక. వాళ్ల నడిగి లేదనిపించుకోవడమే గాక ఎంత అవమానం. హోటల్లో ఒకరిద్దరు తెలిసిన వాళ్లున్నా వాళ్లని ఈ సందర్భంలో అడగడం అసహ్యంగా ఉంటుంది.

ఇప్పుడు ఈ ఆపదలోంచి బయటపడటానికి రెండే రెండు మార్గాలున్నాయి. ఒకటి- వాచీ విప్పి టేబులు మీదయినా పెట్టాలి. లేదా చొక్కా విప్పి ఎంగిలి ప్లేట్లు, కప్పులన్నా కడగాలి. క్యాషియర్ మొదటి దానికి ఒప్పుకో కపోయినా రెండో దానికి తప్పకుండా ఒప్పుకుంటాడు.

నేను నా ఫ్రెండ్స్ వైపు చూశాను. ఇద్దరూ కూర్చుని నవ్వుకుంటూ మలయాళ సినిమాలోని ఒక సెక్స్ సీను గురించి దీర్ఘంగా చర్చించుకుంటున్నారు. నేను బిల్లు చెల్లించి బయటపడితే నా వెనకాలే రావాలని ఎదురు చూస్తున్నారు. "అనవసరంగా వీళ్లకు కప్పులో పాలి ప్పించి నేను పప్పులో కాలేశాను గదరా దేవుడా!" అనుకుంటున్నాను.

ఒకరొకరుగా అందరూ బిల్లు చెల్లించి పోతున్నా నేను అలాగే నిలబడి ఉండడం చాలామందికి అనుమానం తెప్పిస్తూ ఉంది. మెరపులాంటి ఆలోచనలు ఎన్నో తళుక్కున మెరిసి మాయమైపోతున్నాయి గాని ఏదీ నూటు కావడం లేదు. ఆ ఆలోచనలు ఎటువంటివంటే ఒక్కసారిగా జనంలో కలిసి పరుగెత్తుకు పారిపోవడం, లేదా చప్పున క్యాషియర్ రెండు చేతులు పట్టుకుని "బాబూ, ఇవి చేతులు కావు, కాళ్లనుకో' అనడం వంటివి కూడా ఉన్నాయి.

ఇంతలో నా అదృష్టం బాగుండి రోడ్డుమీద పోతూ కనిపించాడు నా చిరకాల మిత్రుడు విశ్వం. అతను నా ఫ్రెండే కాక దూరపు బంధువు కూడా.

"హలో!" అంటూ చేయి పైకెత్తి రోడ్డు క్రాస్ చేసి హోటల్లోకి వచ్చాడు. ఇద్దరం మళ్ళీ లోపలికి నడిచా ము.

"మాకు పనుంది, మేం వెళ్తాంరా!" అన్నారు నా స్నేహితులు.

"సరే- వెళ్లండిరా. మీ పని అయిపోయిందిగా!" అన్నాను వంకరగా నవ్వుతూ. వాళ్లు క్యాష్ కౌంటర్ దగ్గర కొచ్చేసరికి నేను క్యాషియర్ వైపు చెయ్యెత్తి సంజ్ఞ చేశాను బిల్లు నేను చెల్లిస్తానని.

వాళ్లు వెళ్లిపోయిన తరువాత మిత్రుణ్ణి పలకరించా ను.

"ఏమోయ్! ప్రమోషన్ వచ్చిన తర్వాత కనిపించలే దు. పార్టీ ఇవ్వబడుతుందనా?" అన్నాను.

అతనికి ఈమధ్యనే జూనియర్ లెక్చరర్ నుండి సీనియర్ లెక్చరరుకు ప్రమోషన్ వచ్చింది.

"అదేం కాదురా. వీల్లేక కలుసుకోలేకపోయాను. ఐయామ్ సారీ!" అన్నాడు.

"రెండు టీ." ఆర్డరిచ్చాను.

"టీ కాదు. ఇంకేమైనా తీసుకో. తర్వాత టీం తీసు కుందాం" అన్నాడు విశ్వం.

"నే నిప్పుడే ఆమ్లెట్ తిన్నాను. ఆమ్లెటుకు ఆర్డరివ్వ మంటావా?" అన్నాను. ఎలా నా బిల్లు డిస్పోజ్ చె య్యాలా అని ఉపాయం ఆలోచిస్తూ.



"మీ కాళ్లకు ఈ బూట్లు సరిపోయినట్లున్నాయి. చాలా చిన్నవిగా అనిపిస్తున్నాయి. ఎక్కడి నుంచి తెచ్చారు?"

"చెట్టు మీద నుంచి" అన్నాడు కోపంతో రంగ నాథం.

"అలాగా? ఇంకా కొన్ని రోజులు అలాగే చెట్టు మీదనే ఉంచి ఉంటే కొస్త పెద్దగా అయ్యేవి కదా? అప్పుడు తెచ్చుకునుంటే బాగుండేది" అన్నాడు రాజు అతని వ్యంగ్య ధోరణిని తిప్పికొడుతూ.

నాగేశ్వరరావు
రాజవీధి

"అబ్బే, నాకొద్దు. నేను నీ కోసమే చెప్పాను."

"అలా అయితే టీతో సరిపెట్టుకుందా." అన్నాను. ఇంతలో సర్వరు రెండు కప్పుల్తో టీ తీసుకొచ్చి మా ఎదురుగా పెట్టాడు. నేను నా పాత బిల్లు అతని చేతికిచ్చి "రెండు బిల్లులూ కలిపి ఒకటిగా వెయ్" అన్నాను. ఎక్కణ్ణుంచి వచ్చిందో ఆ మొండిధైర్యం. ఒకవేళ విశ్వం బిల్లు తీసుకోకపోతే అడిషనల్‌గా నా మీద రెండు రూపాయల భారం పడ్డట్లే.

సర్వర్ అది తీసుకుని వెళ్లిపోయాడు. నేను మాట్లాడు తూనే ఆలోచిస్తున్నాను. ఆలోచిస్తుండగానే వచ్చాడు సర్వర్. కొత్త బిల్లు మొత్తం పదకొండు రూపాయలు.

ఇద్దరి మధ్యా ఉన్న బిల్లు ఆశగా మావైపు చూస్తోంది.

## బాక్టీరియాని పోషించే ఆవు!

పాల కోసం మనం ఆవులను పోషిస్తుంటాం. కాని చిత్రమేమంటే ఆవు ఓ రకం బాక్టీరియాని పోషిస్తూ ఉంటుంది. ఇంతటి బాక్టీరియాని పెంచిపోషించాల్సిన అవసరం ఆవుకేమొచ్చిందనే కదా మీ అనుమానం... ఆవు గడ్డి తింటుంది కదా.... ఆ గడ్డిలో 'సెల్యూలోజ్' ఉంటుంది కదా... ఆ సెల్యూలోజ్‌ని నేరుగా అరిగించుకో వడం కష్టం. అందుకే దాన్ని సరళ రూ పంలోకి విడగొట్టాలి. అలా చేసే బాక్టీరియా ఆవు కడుపులో ఉంటాయి. తినే గడ్డి అరగా లంటే ఈ ఆవుకు ఈ బాక్టీరియా అవసరం ఎంతైనా ఉంది. అందుకే బాక్టీరియాకు ఆహారం అందిస్తుంది. దాని ద్వారా గడ్డి సులభంగా జీర్ణమయ్యేలా చేసుకుంటూ ఉంటుంది ఆవు. ఇది కూడా ఓ రకం సహజీవనమే.

-తుర్లపాటి నాగభూషణరావు

విశ్వం ఏదేదో మాట్లాడేస్తున్నాడు. 'వాడు దీని సంగతి పట్టించుకోడేం' అని బిల్లు వైపు క్రీగంట చూస్తూ మాట్లాడుతున్నాను. బిల్లుకు నిజంగా ప్రాణమే ఉంటే నా అవస్థ చూళ్లేక విశ్వం వైపు జరిగిపోయేది. అంత బాధాకరంగా ఉన్నాయి నా చూపులు.

చివరకు ఒకటి నిర్ణయించుకున్నాను. బిల్లు నేనే ఇవ్వాల్సి వస్తే విశ్వానికి పరిస్థితి చెప్పి డబ్బు అడిగి తీసుకొంటాను. ఇప్పటికే ఆలస్యమైన నాకు ఇంకా ఆల స్యమైతే ఇటు కొంపలోను, అటు ఆఫీసులోను అక్షింత లు తప్పవు.

ఇక నేనే లేచి నిలబడి "పద విశ్వం వెళ్దాం. నాకు మార్కెట్లో కొద్దిగా పని ఉంది" అంటూ బిల్లు చేతిలో తీసుకున్నాను.

నాకు నిరాశ పుట్టింది. వాడు "నే నిస్తానని తీసు కుంటాడనుకున్నాను. కానీ అది జరగలేదు. అంతా సర్వనాశనం. వేసుకున్న ప్లాన్ ఎదురు తిరిగింది. అదృష్ట వశాత్తు దొరికిన పిట్ట రెక్కలాడించుకుంటూ ఎగిరిపో యింది. ఇప్పటికే క్యాషియర్ దగ్గర ఒకసారి అవ మానం. ఇది రెండవసారి అవమానం. ఏడుపు ముఖం పెట్టుకుని విశ్వం వెనుకనే బిల్లు పట్టుకుని కౌంటర్ దగ్గరకు నడిచాను.

నేను బిల్లు టేబులు మీద పెట్టగానే ఎండిపోయిన నా ఆశావృక్షాన్ని చిగురింపజేస్తూ చప్పున బిల్లు మీద ఇరవై రూపాయల నోటు పెట్టాడు విశ్వం. నా ముఖం వికసించింది. "ఎందుకులేరా!" అంటే మళ్లీ నోటు జేబులో పెట్టుకుంటాడని బిల్లుని, వాడి ఇరవై రూపా యల నోటుని, వాడిని అలాగే వదిలేసి వచ్చి రోడ్లో నిలబడ్డాను.

వాడు వచ్చిన తర్వాత "చాలా థ్యాంక్స్‌రా!" అన్నా ను.

"థ్యాంక్స్ దేనికిరా! నేనే నీకు థ్యాంక్స్ చెప్పాలి" అన్నాడు.

"దేనికిరా?" అన్నాను ఆశ్చర్యంగా.

"దేనికంటే చెబుతాను విను. నిన్న సాయంత్రం యాభై రూపాయల నోటిచ్చి ఒక సిగరెట్ పాకెట్ కొన్నాను. వాడిచ్చిన చిల్లర రెండు ఇరవై రూపాయల నోట్లు, ఒక అయిదు రూపాయల నోటు. ఉదయం నా భార్య బ్యాంకుకెడుతూ చిల్లర కోసం నా దగ్గరున్న డబ్బు తీసి "ఇదేమిటండీ, దొంగనోటు" అంటూ ఒక ఇరవై రూపాయల కాగితం పైకెత్తి చూపింది. అప్పుడు గుర్తొ చ్చింది. నేనెక్కడ పప్పులో కాలేశానో. అది సిగరెట్ బంకు వాడిచ్చింది. వెంటనే చించేయబోయింది. నేను "తర్వాత చించేస్తానులే" అంటూ నా భార్యను అలా పంపి ఇలా రోడ్డున పడ్డాను. ఇంతలో నువ్వు పిలవడం, ఇరవై రూపాయల నోటు కాంటీన్ వాడికి అంటగట్టడం జరిగిపోయింది. ఇకపద, ఆలస్యం అమృతం విషం." నా దగ్గర వీడ్కోలు తీసుకుని వడివడిగా వెళ్లిపోయాడు.

నేను మార్కెట్ వైపు అడుగులు వేస్తూ ఆలోచిస్తున్నా ను. 'ప్రతి ఒక్కడూ జీవితంలో ఒకసారైనా ఏదో విధంగా పప్పులో కాలేసేవాడే. పూర్తిగా దిగబడిపోయిన తర్వాత గానీ తెలియదు. తను ఎంత దారుణంగా మోసపోయా డో! మోసపోయిన వాడు ఊరుకుంటాడా! ఇంకొకడి చేత పప్పులో కాలేయిస్తాడు. అందుకే చినిగిపోయిన ఈ నోట్లను ఎవరికైనా అంటగట్టాలి అనుకుంటూ మార్కెట్లో కి నడిచాను.